www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | సోమవారం | 04 నవంబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :05 వేల : 5.00




- త్వరలో కాళోజీ కళా క్షేత్రానికి శంకుస్థాపన
- భద్రకాళి దేవాలయాన్ని ఆధునీకరిస్తాం
- భద్రకాళి చెరువు ఆక్రమణలు అరికడతాం
- వరంగల్ అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి
- ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్రాభివృద్ధి
- మార్చి తరువాత వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడి

హైదరాబాద్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్ను అన్నివిధాల అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ క్రమంలోనే రాజధాని అంశంపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తుం దని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు నగరంలోని పలు అభివృద్ధి పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. త్వరలోనే నగరంలోని కాళోజీ కళా క్షేత్రాన్ని ప్రారం భోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు వివ రించారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృ ద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఆయన మాట్లాడుతూ" "వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండో రాజధానిగా అభివృద్ధి చేసే క్రమం లో భాగంగా భద్రకాళి దేవా లయానికి సంబం ధించిన మాఢవీధులు, ఆల యానికి అనుకుని ఉన్న లేక్ను అభివృద్ధి చేసేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అంతేకా కుండా పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి త్వరలోనే శంకుస్థాపన చేయనున్నారు. భద్రకాళి జలాశయాన్ని పూర్తిస్థాయిలో తాగునీటి జలాశయంగా మారుస్తాం. త్వరలో సర్వే నిర్వహించి, భద్రకాళి జలాశయం ఆక్రమణలు తొలగిస్తాం. అలానే వరంగల్ నగరవాసులకే కాకుండా జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రజలందరికీ కూడా ఉపయోగి "కరమైన ఒక మంచి విమానాశ్రయాన్ని కూడా ఈ ప్రభుత్వం ఇవ్వబోతోంది." అని అన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి, మాడవీధుల అభివృద్ధి పనులపై కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మరోవైపు జలాశయానికి సంబంధించిన వివరాలను అధికారులను అడగగా సరిగా స్పందించకపోవడంతో అధికారులు తీరుపై మంత్రి మండిపడ్డారు. ఇదిలా ఉండగా గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో ఆదివారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన,ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్రం వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ అతిథులుగా హాజరు కాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.



# బీసీ కులగణనకు ప్రత్యేక కమిషన్

### హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

### బీసీ కులగణనపై చిత్తశుద్ధితో ఉన్నాం: సీఎంరేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : బీసీ కులగణనకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చింది. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు రేపటిలోగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం స్పష్టం చేశారు. స్థానిక సం స్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల కల్పన కోసం రాజకీయంగా వెనుకబడిన వర్గాల (బీసీ) జనాభా గణాంకాల సేకరణకు ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలన్న పిటిషనర్ మాజీ ఎంపీ ఆర్. కృష్ణయ్య విజ్ఞప్తిని తక్షణం పరిశీలించి నిర్ణయం తీసుకోవాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు అందిన వారంలోగా నిర్ణయం ఉండాలని పేర్కొంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కోర్టు ఉత్తర్వుల మేరకు సోమవారం లోపు డెడికేషన్ కమిటీ ఏర్పాటు కానుంది.

# నువ్వా.. నేనా..

### ఉత్కంఠ భరితంగా అమెరికా ఎన్నికల ఘట్టాలు




అమెరికా అధ్యక్ష ఎన్నిక ల్లో ప్రతిదశలోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అధ్యక్ష అభ్యర్థిపై హత్యాయత్నం జరగ్గా.. మరోసారి ప్రచారం మధ్యలో ఏకంగా ప్రధాన పార్టీ అభ్యర్థినే మార్చేసింది. ప్రచారం ఆసాంతం నువ్వా నేనా అన్నట్లు సాగుతోంది. ఈ ఏడాది మే 30న ట్రంప్ ఓ హష్ మనీ కేసులో దోషిగా తేలారు. ఇది రిపబ్లికన్లకు తీవ్రమైన షాక్. 2016లో ఎన్నికల విజయం వేళ శృంగార తార స్టామీ డేనియల్స్కు కొంత సొమ్ము చెల్లించారు. దీనికి బదులు ఆమె ట్రంప్తో సంబంధాన్ని డా ఉండాలన్నది నిబంధన. ఈ సొమ్మును ట్రంప్ వ్యాపారాల్లో తప్పుడు లెక్కలు చూపించి తీసుకొచ్చిందిగా గుర్తించారు. ఈ విచారణ సందర్భంగా ట్రంప్తో తన శృంగార అనుభవాలను న్యాయస్థానానికి వెల్లడించింది. కానీ, ఈ తీర్పుతో ట్రంప్ ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హత వేటు వేసే చట్టాలు ఏమీలేవు. దీంతో ఆయన రేసులో కొనసాగారు. అధ్యక్ష ఎన్నికల తొలి డిబేట్ లో బైడెన్ ప్రదర్శనతో డెమోక్రట్లలో తీవ్ర నిస్పృహ మొదలైంది. పార్టీ నామినీగా ఎన్నికల్లోకి దిగిన ఆయన జూన్ 27న జరిగిన కార్యక్రమంలో ట్రంప్ ముందు తేలిపోయారు. 81 ఏళ్ల బైడెన్ చర్చా కార్యక్రమంలో తరచూ తడబడ్డారు. అంతేకాదు.. చాలా విషయాలు ఆయన మర్చిపోయారు. ఆ తర్వాత రేసు నుంచి వైదొలగాలని విరాళాల దాతల నుంచి బైడెన్పై ఒత్తిడి పెరిగింది. కానీ, అదో పీడకల అని చెప్పి ముందడుగు వేశారు. ఆ చర్చ తర్వాత ట్రంప్ మద్దతు గణనీయంగా పెరిగిపోయింది. పెన్సిల్వేనియాలో జులై 13న ట్రంప్పై ఓ యువకుడు కాల్పులు జరిపాడు. ఈ ఎన్నికల మొత్తంలో అత్యంత సంచలన ఘటన ఇదే. గాయాలపాలైన ట్రంప్.. రక్తమోడుతూ పిడికిలి బిగించి 'ఫైట్.. ఫైట్.. ఫైట్ ' అంటున్న వీడియో వైరల్గా మారింది. అమెరికా రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలక కాల్పులు జరిపిన థామస్ మాథ్యూ క్రూక్స్ను సీక్రెట్ సర్వీస్ దళం కాల్చి చంపింది. ఆ తర్వాత ఓ సభలో ట్రంప్ మాట్లాడుతూ 'నేను ప్రజాస్వామ్యం కోసం తూటా దెబ్బతిన్నాను' అని ప్రకటించారు. ఈ ఘటన రిపబ్లికన్ల రేటింగ్ను బాగా పెంచింది.

ట్రంప్పై కాల్పుల ఘటన తర్వాత ఉలిక్కిపడ్డ డెమోక్రట్లు తమ విజయావకాశాలు సన్నగిల్లాయని గ్రహించారు. ఈ నేపథ్యంలో

2 లో

# ప్రేమ, ద్వేషాల మధ్య పోరు

- నాన్న హంతకురాలితో ఆలింగనం చేసుకున్న వ్యక్తి ప్రియాంక
- ఆమెను సోదరిగా పొందడం నా అదృష్టం
- వయనాడ్ ఎన్నికల ప్రచారంలో రాహుల్

వయనాడ్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడం దేశంలో ప్రధాన పోరాటమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కోపంతోనో ద్వేషంతోనో రాజ్యాంగం రాయలేదని, వినయం, ఆప్యాయతతో రాశారన్నారు. సోదరి ప్రియాంకకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వయనాడ్లోని మనంతవడిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ప్రసంగించిన రాహుల్.. తమ తండ్రి హత్య కేసులో దోషిని (నళినిని ఉద్దేశిస్తూ) కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంక అని కొనియాడారు. వయనాడ్లో జరుగుతున్న ఎన్నిక ప్రేమ, ద్వేషాల మధ్య జరుగుతోన్న పోరాటమన్నారు. "మా నాన్న (రాజీవ్ గాంధీ) హత్యకేసులో దోషిగా తేలిన వ్యక్తిని కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంకా గాంధీ. నళినిని కలిసిన తర్వాత నా దగ్గరకు వచ్చిన ప్రియాంక ఎంతో భావోద్వేగానికి గురయ్యింది. అంతేకాదు, ఆమెను చూస్తే



బాధేసినట్లు చెప్పింది" అని రాహుల్ గాంధీ గుర్తు చేసుకున్నారు. ప్రియాంకను సోదరిగా పొందడం తన అదృష్టమని, ఇప్పుడు వయనాడ్లో విజయం సాధిస్తే అత్యుత్తమ ఎంపీగాను ఉంటారని చెప్పారు. దేశంలో ఇప్పుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం జరుగుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ద్వేషం తోనో, కోపంతోనే రాజ్యాంగాన్ని రాయలేదని.. బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడి, ఏళ్లపాటు జైళ్లలో గడిపిన వారు వినయంతో, ప్రేమతో దీనిని రాశార న్నారు. అందుకే మనకు కావాల్సింది ద్వేషపూరిత రాజకీయాలు కాదని, ప్రేమ, ఆప్యాయతతో కూడిన రాజకీయాలు అవసరమన్నారు.

# నువ్వా.. నేనా..

నాన్సీ పెలోసీ వంటి నేతలు అధ్యక్ష అభ్యర్థిత్వం నుంచి బైడెన్ వైదొలగాలని బలంగా డిమాండ్ చేశారు. స్వపక్షంలోనే వ్యతిరేకత తట్టుకోలేక బైడెన్ జులై 21న రేసు నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించి.. కమలా హారిస్ పేరును నామినేట్ చేశారు. 1968 తర్వాత తొలిసారి సిట్టింగ్ అధ్యక్షుడు ఎన్నికల్లో పాల్గొననట్లైంది. ఇక హారిస్ రాకతో ట్రంప్నకు మళ్లీ బలమైన పోటీ మొదలైంది. సెప్టెంబర్ 15న ట్రంప్ ఫ్లోరిడాలోని తన ప్రైవేటు గోల్ఫ్ కోర్స్లో ఉండగా.. కాల్పుల చప్పుళ్లు వినిపించాయి. ఓ దుండగుడు భారీ ఆయుధంతో కనిపించడంతో సీక్రెట్ సర్వీస్ సిబ్బంది వెంటాడారు. అతడిని రెయాన్ రౌత్ గుర్తించారు. రేసులోకి వచ్చిన నాటి నుంచి హారిస్ వేగంగా పుంజుకొన్నారు. ఎన్నికల తేదీ దగ్గరపడే కొద్దీ ఆమె చాలా సర్వేల్లో ట్రంపు వెనక్కి నెట్టేశారు. ముఖ్యంగా సెప్టెంబర్ 10వ తేదీన జరిగిన చర్చా కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని ఓడించారు. ఆ తర్వాత చర్చా కార్యక్రమాలకు ట్రంప్ ఆసక్తి చూపించలేదు.ఇక అక్టోబర్ 27న న్యూయార్క్ మాడిసన్ స్క్వేర్ గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో ఓ రిపబ్లికన్ వక్త ప్యూర్టోరికోను చెత్తతో పోల్చడం వివాదం రేపింది. ఆ తర్వాత ట్రంప్ మద్దతుదార్లను బైడెన్ చెత్తతో పోల్చారు. ఈ అంశం కూడా హారిస్ పుంజుకోవడానికి కొంత ఉపయోగపడింది. అక్టోబర్ 29న శ్వేతసౌధం ఎదుట నేషనల్ మాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో వేల మంది పాల్గొనడం రిపబ్లికన్లను ఆందోళనకు గురిచేసింది. నేను అధికారంలోకి వస్తే ధరలు అదుపులోకి :ట్రంప్ న్యూయార్క్(జనంసాక్షి): అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్ కమలా హారిస్ పోటాపోటీగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ స్వింగ్ స్టేట్ నార్త్ కరోలినాలోని గ్రీనో్బరోలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఎన్నికలు జరిగిన అనంతరం ప్రజల ఓట్లతో గెలిచి అధ్యక్ష పీఠాన్ని అధిరోహిస్తానని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడితే దేశంలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని అంతం చేస్తానని, విపరీత చర్యలకు పాల్పడే నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలు తమ ఓటుతో హారిసన్ను ఇంటికి సాగనంపాలని.. ఆమె ఓటమితోనే అమెరికా రక్షణ సాధ్యమవుతుందన్నారు. తాను అధికారంలోకి వస్తే పన్నులను తగ్గిస్తానని, వేల అమెరికన్ కంపెనీలను వెనక్కి తీసుకొచ్చి కార్మికుల వేతనాలను పెరిగేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. కమలా హారిస్ అధికారంలోకి వస్తే అమెరికాలో అభివృద్ధి కుంటుపడుతుందని, ఆర్థిక వ్యవస్థ పతనమవుతుందని విమర్శించారు. దాని వల్ల అమెరికన్లకు కోలుకోలేని దెబ్బ తగులుతుందని హెచ్చరించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబరు 5న జరగనుండగా పలు ప్రాంతాల్లో ముందస్తు ఓటింగ్ నిర్వహిస్తున్నారు. దీని ద్వారా ఇప్పటికే దాదాపు 6.1 కోట్ల మంది ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు సమాచారం. అధ్యక్ష అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. మరోవైపు జార్జియా, నార్త్ కరోలినా ప్రాంతాల్లో హారిస్, ట్రంప్ల మధ్య గట్టి పోటీ ఉన్నట్లు తాజా సర్వేలు వెల్లడిస్తున్నాయి. జార్జియాలో ట్రంప్నకు 48 శాతం, హారిస్కు 47 శాతం మద్దతుగా ఉన్నారు. ఇక, నార్త్ కరోలినాలో హారిస్కు 48 శాతం, ట్రంప్ నకు 47 శాతం మద్దతుగా ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది. 2008 ఎన్నికల్లో డెమోక్రటిక్ నుంచి అధ్యక్ష రేసులో ఉన్న ఒబామాకు నార్త్ కరోలినా మద్దతిచ్చింది. అయితే, తరువాత ఎన్నికల నుంచి రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతుగా నిలవడం గమనార్హం.

# కోమాలో ఉన్న వలస కార్మికుడి వైద్యానికి ముఖ్యమంత్రి సాయం



హైదరాబాద్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : కోమాలో ఉన్న వ్యక్తి వైద్యానికి సీఎం సాయం అందించారు. ఖతార్లో పనిచేస్తున్న నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం నాగంపేటకు చెందిన బదనపల్లి సాయన్న తీవ్ర అనారోగ్యంతో కోమాలోకి వెళ్లాడు. పది నెలలుగా ఖతార్లోని ఆసుపత్రిలో ఉన్న అతడిని కుటుంబసభ్యులు, ఆత్మీయుల సమక్షంలో ఉంటే పరిస్థితి మెరుగు పడవచ్చనే ఉద్దేశంతో కంపెనీ యాజమాన్యం శుక్రవారం ఖతార్ నుంచి హైదరాబాద్లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించింది. అయితే తమకు ప్రైవేటులో చికిత్స అందించే ఆర్థిక స్థోమత లేదని సాయం చేయాలని సాయన్న భార్య, పిల్లలు సీఎం రేవంత్కు విజ్ఞప్తి చేశారు.సీఎం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ జీఏడీ ఎస్.వెంకట్రావు, సెక్షన్ ఆఫీసర్ చిట్టిబాబుకు ఆదేశించారు. వారు వెంటనే సాయన్నకు నిమ్స్లో అడ్మిషన్కు అనుమతి మంజూరు చేయించారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల గల్ఫ్ తదితర దేశాలలో పనిచేసే ప్రవాసీ కార్మికుల పేర్లు రేషన్ కార్డుల నుంచి తొలగించడంతో వారికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించడం లేదని కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి అన్నారు. అచేతన స్థితిలో ఉన్న పేద వలస కార్మికుడు సాయన్నను ఆదుకొని నిమ్స్లో చికిత్స అందిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తజనసంద్రం.. యాదాద్రి క్షేత్రం



యాదగిరిగుట్ట,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహుడి క్షేత్రం ఆదివారం భక్తజనసంద్రమైంది. కార్తీక మాసం రెండో రోజు, వారాంతపు సెలవుదినం కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. వాహనాలతో పార్కింగ్ స్థలం నిండిపోగా క్షేత్రం చుట్టూ ఉన్న రింగ్రోడ్డులో కూడా వాహనాలను పార్కింగ్ చేశారు. కార్తీకమాసం పురస్కరించుకొని ఆలయంలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సత్యదేవుడి వ్రతాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపారాధన స్థలాల్లో భక్తులతో రద్దీ నెలకొంది. కొండపైన గర్భాలయంలో పాంచనారసింహులతోపాటు శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లలో వచ్చిన సుమారు 50వేల మంది భక్తులు ఇష్టదైవాలను దర్శించుకున్నారు. వీఐపీ టికెట్(రూ.150) దర్శనానికి ఒక గంట, ధర్మ దర్శనానికి 2గంటల సమయం పట్టింది. కాగా, క్యూకాంప్లెక్స్లతోపాటు ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద విక్రయశాల, కొండకింద వ్రత మండపం, లక్ష్మీపుష్కరిణి, అన్నదాన సత్రం, కల్యాణ కట్ట తదితర ప్రాంగణాలు భక్తులతో రద్దీగా మారాయి. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.60,82,772 ఆదాయం సమకూరినట్లు ఈవో భాస్కర్రావు తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులపై మావోయిస్టుల దాడి..

## ఆయుధాలు లాక్కొని జంప్..!



ఛత్తీస్‌గఢ్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్స్ ప్రభావిత సుక్మా జిల్లాలో ఆదివారం(అక్టోబర్ 3) నక్సలైట్లు భారీ ఘటనకు పాల్పడ్డారు. జహాన్‌లోని జాగర్‌గుండ గ్రామంలోని అదివారం మార్కెట్‌లో సాధారణ దుస్తుల్లో ఉన్న నక్సలైట్లు ఇద్దరు పోలీసులపై పదునైన ఆయుధాలతో దాడి చేశారు. నక్సలైట్ల దాడిలో ఇద్దరు పోలీసులకూ గాయాలయ్యాయి. ఆ తర్వాత మావోయిస్టులు వారి వద్ద ఉన్న అధికారిక రైఫిల్ తీసుకుని ఘటనా స్థలం నుంచి పారిపోయారు. పిటిఐ కథనం ప్రకారం, నక్సల్స్ దాడి తర్వాత వారపు మార్కెట్‌లో గందరగోళం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన పోలీసులను ఆస్పత్రికి తరలించారు. వీక్లీ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని అక్కడ పోలీసులను మోహరించినట్లు అధికారులు తెలిపారు. విధులు నిర్వహిస్తున్న పోలీసు కానిస్టేబుల్‌పై పదునైన ఆయుధంతో మావోయిస్టులు దాడి చేశారని స్థానిక పోలీసులు తెలిపారు. నక్సలైట్ల యాక్షన్ టీమ్ కానిస్టేబుళ్లు కరాటం దేవా, సోధి కన్నలపై పదునైన ఆయుధాలతో దాడి చేసి, ఆపై వారి రైఫిళ్లను దోచుకుని పారిపోయారని పోలీసు అధికారి తెలిపారు. అక్కడ మోహరించిన ఇతర భద్రతా సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి దాడి చేసిన వారి కోసం వెతకడం ప్రారంభించారు. ఘటనా స్థలంలో పోలీసు బలగాల మోహరింపును పెంచారు. దీంతో పాటు నక్సలైట్ల ఆచూకీ కోసం పలు చోట్ల తనిఖీలు చేస్తున్నారు.నక్సలైట్ల దాడిలో గాయపడిన ఇద్దరు కానిస్టేబుళ్లను మొదట స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు, అయితే తరువాత వారిని రాయ్‌పూర్‌కు రిఫర్ చేశారు. ప్రస్తుతం ఇద్దరు పోలీసులు రాయ్‌పూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడిలో గాయపడిన ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లను జాగర్గుండ పోలీస్ స్టేషన్‌కు చెందిన వారుగా గుర్తించారు.

# వైద్య ఖర్చు అత్యల్పం!



హైదరాబాద్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : దేశవ్యాప్తంగా వైద్య ఖర్చులు పెరిగిపోతుండగా.. తెలంగాణలో మాత్రం అతి తక్కువగా పెడుతుండడం విశేషం. అవును మీరు చదివింది నిజమే! వైద్యంపై అతి తక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది! ఈ విషయంలో పొరుగు రాష్ట్రమైన ఏపీలో పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. వైద్యంపై అత్యధికంగా వెచ్చిస్తున్న రాష్ట్రాల్లో ఏపీ దేశంలోనే నాలుగో స్థానంలో నిలిచింది! ఇక నెలవారీ తలసరి వ్యయంలో కూడా తెలంగాణ టాప్‌లో నిలిచింది! మద్యం, మాంసాహారంపై ఖర్చులో తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి! ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వ సంస్థ 'జాతీయ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్‌ఎసఎసవో)' సర్వేలో వెల్లడయ్యాయి. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం, పట్టభద్రులు, నిరుద్యోగం.. లాంటి అనేక అంశాలపై ఎన్‌ఎసఎసవో వివరాలు సేకరించింది. జూలై-2022 నుంచి జూన్-2023 మధ్య అన్ని రాష్ట్రాల్లో 3 లక్షలకు పైగా కుటుంబాలు ఈ సర్వేలో పాల్గొన్నాయి. వీటిలో గ్రామీణ ప్రాంతాల్లో 1.73 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 1.28 లక్షల కుటుంబాలు ఉన్నాయి. గ్రామీణ, పట్టణాల్లో కుటుంబాలు చేస్తున్న ఖర్చు, ఇతర అంశాలకు సంబంధించిన సర్వే వివరాలను ఇటీవలే విడుదల చేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణ ప్రాంతాల్లో వైద్యంపై అతి తక్కువ ఖర్చుతో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలవగా, అత్యధిక ఖర్చులో ఏపీ(12్న) నాలుగో స్థానంలో నిలిచింది. పశ్చిమబెంగాల్ ప్రజలు తమ మొత్తం ఆదాయంలో అత్యధికంగా 15 శాతం వైద్యంపై ఖర్చు చేస్తుండగా.. 14.4్నతో కేరళ, 12.4తో పంజాబ్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ విభాగంలో తెలంగాణలో ఖర్చు 6.1 శాతం మాత్రమే. గ్రామీణ ప్రాంతాల్లో 17.9 శాతంతో కేరళ, 16.8తో పశ్చిమబెంగాల్ తొలి రెండు స్థానాల్లో ఉండగా.. 16.6 శాతంతో ఏపీ తర్వాతి స్థానంలో ఉంది. ఈ విభాగంలో తెలంగాణ 10.3 శాతంతో తక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రంగా నిలిచింది ప్రైవేటు పాఠశాలలు పెరుగుతున్నా.. కార్పొరేట్ సంస్కృతి విస్తరిస్తున్నా.. దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అత్యధికులు సర్కారు బడుల్లోనే చేరుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 6-10 ఏళ్ల వయసు చిన్నారుల్లో 82.2 శాతం మంది సర్కారు పాఠశాలల్లో చదువుతుండగా.. పట్టణ ప్రాంతాల్లో 54.7 శాతం మంది చదువుతున్నారు. తెలంగాణలో మాత్రం ప్రైవేటు బడుల్లోనే ఎక్కువ మంది అభ్యసిస్తున్నారు. 6-10 ఏళ్ల చిన్నారుల్లో 94.2 శాతం మంది బడులకు వెళ్తున్నారు. వీరిలో 52 శాత మంది ప్రైవేటులో.. 48శాతం మంది ప్రభుత్వ బడుల్లో చదువుతున్నారు. దేశవ్యాప్తంగా 25 ఏళ్లు పైబడిన వారిలో కేవలం 38 శాతం మందే పదో తరగతిని పూర్తి చేశారు. 62 శాతం మంది విద్యార్హత పది లోపే. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 30.4 శాతం ఉండగా.. పట్టణాల్లో 56.6 శాతంగా ఉంది. తెలంగాణలో 25 ఏళ్లు పైబడిన మొత్తం జనాభాలో పదో తరగతి పూర్తి చేసుకున్నవారు 45.4 శాతం మాత్రమే ఉన్నారు. 'స్కిల్ ఇండియా' పేరుతో నిరుద్యోగులకు శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పిస్తున్నామంటూ కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. అయితే కేంద్రం చేపట్టిన ఈ సర్వేలో మాత్రం క్షేత్రస్థాయి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. దేశవ్యాప్తంగా 15-29 ఏళ్ల వారిలో 25.6 శాతం మందికి ఉద్యోగాలకు కావాల్సిన కనీస విద్య లేదు. ఉపాధి, నైపుణ్య శిక్షణకు దూరంగా ఉన్నారు. 2021 గణాంకాల ప్రకారం మొత్తం దేశ జనాభాలో 27.2 శాతం మంది 15-29 మధ్య వయసువారే. ఈ లెక్కన దేశ జనాభాలో దాదాపు 7 శాతం యువత విద్య, ఉపాధి, శిక్షణలకు దూరంగా ఉన్నారు. అంటే దాదాపు 10 కోట్ల మంది నిరుద్యోగులు. తెలంగాణలో 15-29 మధ్య వయసున్న మొత్తం జనాభాలో 16.1్న మందికి ఉపాధి, నైపుణ్య శిక్షణ లేదు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో 16.1 శాతం.. పట్టణాల్లో 16.4 శాతంగా ఉంది.

# క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యానికి ఉల్లాసం



నర్సాపూర్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ బ్యాట్మెంటల్ లీగ్ గత నాలుగు రోజుల నుండి నర్సాపూర్ పట్టణంలో టీచర్స్ ఫ్రెండ్లీ బ్యాట్మెంటల్ లీడ్ నడుస్తుంది ఆటలు నిజజీవితంలో మానసికంగా శారీరకంగా దృఢత్వానికి పెంచడానికి మంచి అలవాట్లను మలుచుకోవడానికి ఒక మంచి నిదర్శనానికే ప్రభుత్వ ఉద్యోగులము ఆయన మేమందరం కలిసి ప్రతి హాలిడే రోజు క్రికెట్ మరియు డైలీ సాయంత్రం మరియు ఉదయము బ్యాట్మెంటన్ ఆడటం జరుగుతుంది ఇలా ఆడటం మూలంగా మేమందరము చాలా ఆనందంగా ఉంటున్నాము కాబట్టి నర్సాపూర్ పట్టణంలో ఇప్పటికైనా ఒక ఇండోర్ స్టేడియం ను నిర్మించగలరని నర్సాపూర్ నాయకులందరినీ వేడుకుంటూన్నాము ఇట్టి ఆటలో విజేతలుగా శంకర్ మరియు ప్రసాద్ టీమ్ సెకండ్ ప్రైజ్ భాస్కర్ మరియు రవి టీమ్ వీళ్లను అభినందిస్తూ ముఖ్యఅతిథిగా నర్సింగ్ రావు అన్న నర్సాపూర్ ఎస్ జి టి యు యూనియన్ మండల అధ్యక్షులు గణేష్ నర్సాపూర్ యుటిఎఫ్, మండల అధ్యక్షులు రవి వీరికి ఆహ్వానించడం జరిగింది. ఇట్టి ఆటకు నిర్వహణ కమిటీగా అప్పలనాయుడు మరియు శ్రీను సార్ కు అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

---

# గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం



కౌడిపల్లి,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు నమస్కారములు కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ అభిమానులకు తెలియజేయునది ఏమనగా చిలుముల సుహాసిని రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ గా నియమించడం జరిగింది కావున ఈ రోజున ఉదయం: 11:00 గంటలకు వేదిక మెదక్ జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ప్రమాణస్వీకారం కలదు కావున మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని మనవి.

---

## కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్ డిఓ జ్యోతి





హత్నూర,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన హత్నూర కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం డి ఆర్ డి ఓ జ్యోతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని ఏ రోజుకు ఆరోజు వెంట వెంటనే మిల్లులకు తరలించాలని ప్రతిరోజు ట్యాబు ఎంట్రీ పూర్తి పుస్తకాలను అప్డేట్ లో ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా మంచి సౌకర్యం ఫస్ట్ ఎయిడ్ బాక్సులు గోనే సంచులు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం జయశ్రీ, ఏపిఎం దేవేందర్, సీసీలు మహేష్, నాగరాణి, వివోఏలు లక్ష్మయ్య, జ్యోతి, ఏ ఈ ఓ రమేష్, రైతులు తదితరులు ఉన్నారు.

---

# వీరశైవ సాహిత్య సదస్సు విజయవంతం





సదాశివపేట,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలోని వీరశైవ సమాజం ఎడ్ల బజార్ నిర్వహిస్తున్నటువంటి వీరశైవ సాహిత్య సదస్సు కార్యక్రమంలో భాగంగా ప్రథమంగా పూజ్య గురువులు షట్ స్థల బ్రహ్మ శ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి, శ్రీ వీరేశ్వర శివాచార్య మహాస్వామి, శ్రీ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ మహాస్వామి , హిరేమట్ మల్లికార్జున స్వామి పూజా కార్యక్రమం నిర్వహించి జ్యోతి ప్రజ్వల గావించి కార్యక్రమం ప్రారంభించినట్లు సమాజం అధ్యక్షులు గందిగ రాజు అన్నారు. అత్యంత ప్రాచీనమైనటువంటి ధర్మం ఈ వీరశైవ ధర్మం. ఈ ధర్మం ముందు తరాలకు అందజేయాలి అన్న గొప్ప సంకల్పంతో వీరశైవ సమాజం ఎడ్ల బజారు ఈ సదస్సును నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, వీరశైవ ధర్మ ప్రచార అధ్యక్షులు జగదేవ్ హీరామట్ అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాచార్య స్వాములు మాట్లాడుతూ ఈ సాహిత్య సదస్సులో పత్ర సమర్పణ మరియు ప్రవచన కార్యక్రమం లో భాగంగా శ్రీ రంజోల్ రాచయ్య స్వామి – వీరసేవ ధర్మ విశిష్టత అనే అంశం పైన ప్రవచనం. శ్రీ నాగ మల్లయ్య స్వామి– పంచాచారములు బసవపదం అనే అంశం పైన ప్రవచనం. శ్రీ మడుపతి విశ్వనాథ స్వామి – ఇష్ట లింగ పూజ విశిష్ట అనే అంశంపై పాత్ర సమర్పణ. జంగం మహేష్ స్వామి సదాశివపేట– వీరశైవ ధర్మ ఆచరణలో యువత పాత్ర అనే అంశం పైన పత్ర సమర్పణ. శ్రీమతి వీణ– సేవ సాహిత్యంలో స్త్రీ అనే అంశం పైన పత్ర సమర్పణ. శ్రీ రాజశేఖర్ స్వామి– సర్వజ్ఞ శతకంపై పాత్ర సమర్పణ. డాక్టర్ శ్రీ మంతయ్య స్వామి– వీరశైవ ధర్మం– శివుని విశిష్టత అనే అంశంపై పత్ర సమర్పణ. శ్రీ పోలే విశ్వనాథం– అష్టావరణముల విశిష్టత అనే అంశంపై పాత్ర సమర్పణ. వివిధ అంశాల పైన ప్రవచన కర్తలు ఉపన్యాసలను అందజేయడం జరిగిందని సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్ అనిమిశెట్టి జయప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమం లో సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి అపర్ణ శివరాజ్ పాటిల్, వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు అడిగే జగదీశ్వర్, నాయి కోటి రామప్ప, మల్లికార్జున పార్టీ, బాబు పాటిల్, శీల మల్లన్న, సులగంట సిద్దేశ్వర్, కోట గుండప్ప, పాసారం శ్రీనివాస్ , చెదిరి బద్రీనాథ్, జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, వీరసేవ సమాజం ఎడ్ల బజార్ గౌరవ సభ్యులు వీర శైవ ప్రధాన కార్యదర్శి సింగిరి కేరి వినోద్ కుమార్, కోశాధికారి అమ్రాధి రాచన్న, వీర మహేందర్, కశెట్టి రమేష్, సిందోల్ రవి, బికులూరు సురేష్, సింధోల్ వినోద్, హ నిమ్మిశెట్టి రచప్పా బసవరాజ్, శేఖర్, వైద్యనాథ్, లోకేష్, మల్లికార్జున్ సమాజం చౌకిమఠం గౌరవ సభ్యులు మరియు మహిళా మండలి భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సాహిత్య సదస్సులో చివరగా వందన సమర్పణ సిందిరి కేరి వినోద్ కుమార్ వందన సమర్పణ చెబుతూ కార్యక్రమాన్ని ముగించారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు

**- పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్**



పుల్కల్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : రైతులు పండించిన వరి పంటను రోడ్లపై ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవని పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. రైతులు తమ పంటలను రోడ్లపై కాకుండా కళ్ళల్లోనే ఆరబెట్టుకోవాలన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోయడం పట్ల అన్ని రకాల వాహనదారులకు తీవ్ర నరకయాతన పడుతున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా రోడ్లపై ధాన్యం ఆరబెట్టుకోవడం వల్ల అనేక మంది తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు కావున వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఉండాలంటే ఏ గ్రామ రైతు కూడా తమ ధాన్యాన్ని రోడ్లపై వేయకూడదన్నారు ఒకవేళ ఎవరైనా తమ వరి ధాన్యాన్ని రోడ్లపై వేసినట్టు తమకు సమాచారం అందిస్తే వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు కావున వీటన్నిటిని రైతులు దృష్టిలో పెట్టుకొని తమ వరి ధాన్యాన్ని తమ కళ్ళల్లోనే ఆరబెట్టుకోవాలన్నారు.

---

# సంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షుడిగా నవాబు రాచిరెడ్డి నియామకం






సదాశివపేట,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం,సంక్షేమం కోసం నా వంతు గట్టి కృషిని చేసి ఉద్యమకారులందరికి ప్రభుత్వపరంగా న్యాయం జరిగేలా శ్రమిస్తానని నవాబు రాచిరెడ్డి అన్నారు. తెలంగాణఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ డా.చీమ శ్రీనివాస్ సంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుగా నవాబు రాచిరెడ్డిని నియమించారు.ఈ సందర్భంగా నవాబు రాచి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఎలా శ్రమించానో అదే తరహా సంగారెడ్డి జిల్లా ఉద్యమ కారుల ఆత్మ గౌరవం,సంక్షేమం కోసం నిబద్ధతగా పని చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కమిటీ చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

---

# ఏఐటీయూసీలో చేరిన గ్రామపంచాయతీ కార్మికులు

**- నిజాంపేట్ మండల కేంద్రంలోసీమ గ్రామ పంచాయతీ కార్మికులు ఏఐటీసీలో చేరిక**

**- ఏఐటీయూసీ లోకి ఆహ్వానించిన ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి**



నారాయణఖేడ్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల కేంద్రంలో నిన్న ఏఐటీసీలో చేరిన గ్రామపంచాయతీ కార్మికులు కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తున్న ఏఐటీయూసీ సంఘం అని అన్నారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ కార్మికుల సమస్యల పైన నిరంతరం పనిచేస్తున్న సంఘం అన్నారు కార్మికుల కనీస వేతనాలు ఈఎస్ఐపిఎఫ్ సమస్యల పైన పోరాటం చేస్తుందన్నారు గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇతర సమస్యలు పరిష్కారం చేయాలన్నారు రాజకీయ నాయకులు ఒత్తిడిని తొలగించాలన్నారు గ్రామపంచాయతీ కార్మికుల సమస్య పైన ఏఐటియుసి ముందుండి పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రవి సాయిలు దత్తు వెంకటరెడ్డి దుర్గయ్య శంకరమ్మ మంజుల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

---

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హత్నూర,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన హత్నూర ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వవా విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హత్నూర ప్రభుత్వ పాఠశాల అవారణలో ఘనంగా నిర్వహించారు. 2000 –2001 సంవత్సరం పూర్వ విద్యార్థి ని, విద్యార్థులు సమావేశానికి హాజరైనారు,చదువులు భోధించిన ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేసి మెమంటోలు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ బాల్య జీవితం ఎంతో సంతోషకరంగా ఉండేదని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని మంచి చెడులను తెలుసుకున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క స్థాయిలో స్థిరపడి ఫ్యామిలీలతో ఆనందంగా గడుపుతున్నామన్నారు. పాఠశాల స్థాయిలో చేసినటువంటి చిలిపి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయ పలకరింపు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులను ఒకే వేదికపై కలుసుకోవడం చాలా సంతోషకరమని ఇప్పటికీ ఉపాధ్యాయులను గుర్తుంచుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ఆహ్వానించిన ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అందరు కలిసి వన భోజనాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం లో ఘనంగా సదర్ ఉత్సవం



రామచంద్రాపురం,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురం పట్టణంలోని సండే మార్కెట్ ప్రాంగణంలో శనివారం సాయంత్రం సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో సదర్ ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగష్ మాజీ కార్పొరేటర్ అంజయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి, గ్రామ పెద్దలు కరికే సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. సదర్ ఉత్సవం సందర్భంగా దున్నపోతుల విన్యాసాలు, ఆటలు, పాటలు మరియు ప్రాంగణమంతా విద్యుత్ దీపాలతో నిర్వాహకులు ఘనంగా అలంకరించారు. సదర్ ఉత్సవానికి వచ్చిన ప్రముఖులను ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

# భేల్ లో విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాలు



రామచంద్రాపురం,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురం లోని భేల్ కంపెనీలో విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాలు నిర్వహించారు. సమగ్రతా సంస్కృతితో దేశ శ్రేయస్సు అనే థీమ్ తో అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 వరకు విజిలెన్స్ అవేర్నెస్ వారోత్సవాలను భేల్ అధికారులు నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వారంలో ఈ విజిలెన్స్ వారోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని భేల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కె.వి రాజా, శ్రీనివాసరావు తెలిపారు. వారోత్సవాలు సందర్భంగా ప్రజలకు అవగాహన భేల్ టౌన్షిప్, కంపెనీ ప్రాంతాలలో బ్యానర్లు, ఎస్ఎంఎస్ వంటి వాటితో అందరికీ అవగాహన మరియు చుట్టుపక్కల పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసాలు, డ్రాయింగ్, పెయింటింగ్ వంటి పోటీలను సైతం నిర్వహించి అందులో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జనరల్ మేనేజర్లు, డిఆర్ఓలు, హెచ్ ఓ డి లు, అన్ని శాఖల అధికారులు, పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





నర్సాపూర్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : నిన్న నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డ్ కి చెందిన 'పంబాల కిష్టయ్య 'అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులను కలిసి సంతాపం తెలిపి వారి కుటుంబ పరామర్శించడం మరియు ,మనోధైర్యం తెలిపిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మరియు నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప అశోక్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు పంబాల బిక్షపతి కౌన్సిలర్ సరిత ఆంజనేయులు గౌడ్ గారు నాయకులు సత్యం గౌడ్ ప్రసాద్ సూరారం నరసింహులు కాలనీవాసులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనతి కాలంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ త్వరలో కేటీఆర్ పాదయాత్ర

- బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి
- సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఎండి ఫయాజ్ షరీఫ్



గుమ్మడిదల,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : అనతి కాలంలోనే కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ త్వరలో పాదయాత్ర ప్రారంభించనున్నారని ఇట్టి పాదయాత్రను విజయవంతం చేయాలని సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎండి ఫయాజ్ షరీఫ్ అన్నారు. గుమ్మడిదల మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావడానికి సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ వ్యవసాయదారులకు వ్యవసాయం చేస్తే పండగ అనే రోజులు పోయి వ్యవసాయం చేస్తే దండగ అనే రోజులు తెచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండు దఫాలుగా రావాల్సిన రైతు బంధు డబ్బులు వ్యవసాయదారులకు ఇవ్వకుండా ఎగ్గొట్టడం జరిగింది పోలీస్ డిపార్ట్మెంట్ రోడ్డు ఎక్కడం ఈ దేశంలో ఎక్కడైనా జరిగిందా మన తెలంగాణలో తప్ప మూసి సుందరికరణ అని చెప్పి హైడ్రా తెచ్చి డ్రామాలు ఆడుతుంది రేవంత్ రెడ్డి సర్కార్ కనీసం వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులకు పెన్షన్ పెంచి ఇవ్వలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు.

# కార్పొరేషన్ తో నిరుపేద ఆర్యవైశ్యులకు సహకారం

- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత





సంగారెడ్డి కరెస్పాండంట్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా నిరుపేద వైశ్యులకు సహకారం అందిస్తామని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత అన్నారు. ఆదివారం సంగారెడ్డి లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పోరాటం చేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని, కార్పొరేషన్ కోసం తాను ముందుండి పోరాటం చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇవ్వకుండా మొదటిసారి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, ఈ నెల 8వ తేదీన తాను కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం రోజున సికింద్రాబాద్ నుంచి అరణ్య భవన్ వరకు నిర్వహించే ర్యాలీకి ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాలను ఎండోమెంట్ నుంచి తప్పిస్తూ జీవో ఇచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిందంటే నెరవేర్చి తీరుతుందన్నారు. ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం. టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ఆర్యవైశ్యులకు తాను ఎప్పటికీ అండగా ఉంటారని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సేవా కార్యక్రమాలు దేవాలయాల నిర్వహణలో ఆర్యవైశ్యులు ఎప్పటికీ ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తాను హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పడం ఆర్యవైశ్యులకు గర్వకారణమన్నారు. నూతన కార్యవర్గానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. నూతన అధ్యక్షునిగా కొంపల్లి విద్యాసాగర్, వర్కింగ్ అధ్యక్షులుగా మాదంశెట్టి పూర్ణచందర్, కార్యదర్శిగా నామ భాస్కర్, కోశాధికారిగా ఆమెటి భాస్కర్, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, వ్యవస్థాపక జిల్లా అధ్యక్షుడు జూలకంటి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు మణిగాల మాణిక్ ప్రభు, కోశాధికారి బొమ్మ చంద్రశేఖర్, టీయూడబ్ల్యుజే జిల్లా అధ్యక్షుడు బండారి యాదగిరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు బుచ్చిలింగం, ఆర్యవైశ్య మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి తోపాటు తేజవతి, జిల్లా అధ్యక్షురాలు పురం రజని, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు తోపాజి హరీష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

- సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం తూకం వేయాలి
- కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి కరస్పాండెంట్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : కొనుగోలు కేంద్రానికి రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చేలా చూడాలని అధికారులను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. ఆదివారం కంది మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ధాన్యం సీరియల్ ప్రకారం తూకం వేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకురాగానే రైతుల వివరాలు సీరియల్ ప్రకారం రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆ ప్రకారమే రైతుల ధాన్యం తూకం వేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తుర్పార బట్టే యంత్రాలు, అకాల వర్షాలకు ధాన్యం పడకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నప్పుడే తూకం వేయాలని, అధిక తేమ ఉన్న ధాన్యం నాణ్యత కోల్పోతుందన్నారు. తాలు తప్ప, చెత్త రాకుండా రైతులు తమ పంటలను కోత కోసే సమయంలో మిషిన్ ఆర్.పీఎం (రేవల్యూషన్స్ పర్ మినిట్) 18 కన్నా ఎక్కువగా అధికారి కిరణ్ కుమార్ ఉన్నారు.

# నూతన ఎస్బిఐ బ్యాంక్ ఖాతాదారుల సేవ కేంద్రంను ప్రారంభించిన ఎంఈఓ




రాయికోడ్,నవంబర్ 04 ( మెతుకు సీమ న్యూస్) : దేశవ్యాప్తంగా ఖాతాదారులకు అన్ని రకాల సేవలను అందిస్తూ,వివిధ రకాల ఋణాలను ఇస్తూ అభివృద్ధి కి తోడ్పాడుతూన్న భారతీయ స్టేట్ బ్యాంక్(ఎస్బిఐ) గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు బ్యాంక్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ఆయా ఏరియాలలో ఖాతాదారుల సేవ కేంద్రలను ప్రారంభిస్తుంది,ఈ తరుణంలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో నిర్వాహకుడు గువ్వ గోపాల్ కు కేటాయించిన నూతన ఖాతాదారుల సేవ కేంద్రంను పూజాకార్యక్రమాలు నిర్వహించి మండల విద్యాధికారి అంజయ్య చేతులమీదుగా ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com